RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :242 గురువారం , డిసెంబర్ 25, 2025, పేజీలు -20 వెల :5/-

## నేనున్నంత కాలం..నీకు
# అధికారం కల్లే

-రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే
-కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
-వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా
-నన్ను..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
-కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
-ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
-నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
-సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా
-నీలాంటి వారిని చాలామందిని చూసా..గుర్తుంచుకో
-కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా
-కొడంగల్ సభలో కెసిఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్

2




## సర్పంచ్‌లకు సిఎం
# రేవంత్ శుభవార్త

●పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా ●నేరుగా విడుదల చేస్తానని ప్రకటన ●గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు ●గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన ●కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి ●కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి

తెలంగాణపత్రికప్రతినిధి: గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన -మిగతా2లో



## మేడారం మహాజాతరకు
# ముమ్మరంగా ఏర్పాట్లు

గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
సంప్రదాయ గిరిజన పద్దతిలో పూజల నిర్వహణ
కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

తెలంగాణపత్రికప్రతినిధి: మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు.ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, -మిగతా2లో

## నిజామాబాద్‌లో అత్యధిక
# సర్పంచ్‌ల గెలుపు



-రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజినరీ నేత
-టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్

తెలంగాణపత్రికప్రతినిధి: రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు. -మిగతా2లో



## పంచాయితీలకు వెంటనే
# నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

తెలంగాణపత్రికప్రతినిధి: గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..



పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు -మిగతా2లో

## సర్పంచ్ ఎన్నికల్లో
# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు



రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు

తెలంగాణపత్రికప్రతినిధి: సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు.'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా -మిగతా2లో

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు



అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
చంద్రబాబు, లోకేశ్ అభినందనల

తెలంగాణపత్రికప్రతినిధి: శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు -మిగతా2లో

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

-శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం
-నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా
-కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

తెలంగాణపత్రికప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ,మిగతా11లో



# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్




తెలంగాణపత్రికప్రతినిధి: హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. -మిగతా2లో

## డీజీపీ శివధర్ రెడ్డి
# నియామక ఉత్తర్వులు

రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ
తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా



తెలంగాణపత్రికప్రతినిధి: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. -మిగతా2లో

## గుజరాత్ నుంచి
# తీసుకువచ్చి పిల్లల విక్రయం

20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం
మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి

తెలంగాణపత్రికప్రతినిధి: చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్లు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని -మిగతా11లో

## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి: ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి: ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

-మొదటిపేజీ తరువాయి: ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

-మొదటిపేజీ తరువాయి: ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

-మొదటిపేజీ తరువాయి: సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# నేనున్నంత కాలం..నీకు అధికారం కల్లే

-మొదటిపేజీ తరువాయి: తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్ల పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు. మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు. సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

-మొదటిపేజీ తరువాయి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

-మొదటిపేజీ తరువాయి: 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింద్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెళ్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తింద్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచింద్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# సదాశివపేట అభివృద్ధి జగ్గారెడ్డితోనే సాధ్యం

సదాశివపేట, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక)

గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో సదాశివపేట పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కాంగ్రెస్ నాయకుడు బిట్ల ప్రేమ్‌కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం నాడు సదాశివపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సదాశివపేటకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్లే పట్టణం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించిన స్థానిక నాయకుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల్లో పట్టణం తీవ్రంగా వెనుకబడి ఉందని తెలిపారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడినా గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో సదాశివపేట అభివృద్ధి దిశగా ముందడుగులు పడుతున్నాయని బిట్ల ప్రేమ్‌కుమార్ అన్నారు. ఇప్పటికే చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు, మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించే సామర్థ్యం జగ్గారెడ్డికే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి కూడా సదాశివపేటను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టీజీఐఐసీ ద్వారా పలు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సదాశివపేటను భవిష్యత్తులో ఒక పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ఆకర్షణ కోసం తాము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నాయకత్వంలో పట్టణ అభివృద్ధితో పాటు ఆర్థిక ప్రగతి కూడా సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, సదాశివపేటను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**-కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**-38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కుల పంపిణీ**
**-త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం**
**-కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 డిసెంబర్

విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు .వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నై అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమంమొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన బారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ,కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, తాసిల్దార్ ఆర్ ఐ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన ఆదర్శ ఆటో యూనియన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకై బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం హయాంలో గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుపుతూ అభివృద్ధి కోసం మా ఆదర్శ ఆటో యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో



ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ కార్యదర్శి సుందరగిరి శంకర్ కోశాధికారి ఈరవేణి జనార్ధన్ సభ్యులు అంబటి రాజారాం లింబాద్రి అధికం శ్రీను



రాజబోయిన చంద్రం ఆశయ గారి ప్రవీణ్ గౌడ్ ఆశయ గారి కార్తీక్ గౌడ్ శనిగారం శ్రీను అంకం వినోద్ ఈరవేణి భాను తదితరులు పాల్గొన్నారు

# 135 సంవత్సరాల చరిత్ర గల ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ సేవలు

చండూర్ డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని ముత్తూట్ ఫిన్ కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ అన్ని వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలందిస్తుందని ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ మంచుకొండ సురేష్, చండూరు బ్రాంచ్ మేనేజర్ బొమ్మకంటి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ చండూరు బ్రాంచ్ లో నిర్వహించిన లక్కీ డ్రా లో నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన నాగటి సుజాత ఫ్రిడ్జ్ బహుమతిగా గెలుపొందారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ నందు సామాన్య ప్రజలకు సౌకర్యార్థంగా అనేక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బంగారం, వ్యాపార, వాహన సేవలతోపాటు, ఈ స్వర్ణ సేవింగ్ తో 50 రూపాయల నుండి ఎంతైనా చేసుకోవచ్చని అన్నారు. అతి తక్కువ వడ్డీతో అన్ని రకాల సేవలు ఒకే చోట ఉండటం అనేది ముత్తూట్ ఫిన్ కార్ప్ నందు మాత్రమే సౌకర్యం కలదు అని,స్వర్ణ వర్షం గోల్డ్ ఈఎంఐ రూపంలో కట్టుకొని బంగారం పొందవచ్చు అని తెలిపారు. హెల్త్ ఇన్సూరెన్స్ పాన్ కార్డు సేవలు ఇక్కడ లభిస్తాయి అన్నారు. ప్రతి పండగకు లక్కీ డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. చిన్న మొత్తలలో భారం లేకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నామని తెలియజేయడం జరుగుతుంది.135 సంవత్సరాల చరిత కలిగిన ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ నందు అనేక సేవలు




పొందిన వినియోగదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిబ్బంది వేణు, వంశీ, మహేష్, సౌమ్య, అంశిత, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని నోసిన వీరబాబు.



కోదాడ : డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని అల్వాలపురం గ్రామ రెండో వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ వార్డ్ మెంబర్ నోసిన వీరబాబు అన్నారు. వార్డులోని మౌలిక సదుపాయాలు, ప్రజల సమస్యలు పరిష్కరించి నిరంతరం కృషి చేస్తానన్నారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు సభ్యులు ప్రజలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సర్పంచులను సన్మానించిన ఉప్పల వెంకటేష్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండలం నాగిల్ల గ్రామంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సన్మానించారు, నాగిళ్ళ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపొందిన పాలకూర్ల సంతోష రాజు గౌడ్ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శాలువాతో ఘనంగా అభినందించారు,అదేవిధంగా మిమ్మల్ని గెలిపించిన మీ గ్రామ ప్రజలకు గ్రామాన్ని మంచి పేరు తీసుకురావాలి. మంచి సేవ కార్యక్రమలు తో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య, మాజీ సర్పంచ్ రమేష్, మార్కెట్ డైరెక్టర్ సుభాష్, సత్తయ్య, మల్లయ్య ,చెన్నయ్య, మహేష్, మల్లేష్, గోవర్ధన్ ,రాములు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో అమంచ రమేష్ అనారోగ్యంతో మృతిచెందారు.రమేష్ కుటుంబానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపు మేరకు గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

: దున్న శ్రీనివాస్.

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం :24 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ అందిస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గొర్రె లకు,మేకలకు నట్టల మందు కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మేకలలో, గొర్రెలలో నట్టల మందు తాగించటం వలన జీవాలలో అంతర పరాన్న జీవులు నశించి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటాయని, శారీరక దృఢత్వం కలిగి జీర్ణకోశ వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ అఖిల,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య,గుండు మహీందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపినాథ్, కరివిరాల మాజీ సర్పంచి పాతకోట్ల నాగేశ్వరరావు,నాయకులు శ్రీకాంత్, అనిల్, పశు వైద్య సిబ్బంది నరసింహారావు, నాగేశ్వరరావు,బిఏలు మహేష్,గోవర్ధన్ రమణ, గొర్రెల,మేకల కాపలదా రులు, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం

-రూ.42 లక్షల 25 వేల 555 ఆదాయం సమకూరింది



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం బహిరంగ వేలాన్ని నిర్వహించారు. దేవస్థానం ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో మొత్తం రూ.42,25,555 దేవాలయానికి ఆదాయం లభించింది. వేలం వివరాలు ఇలా ఉన్నాయి. కొబ్బరికాయల వేలం రూ.11,05,000లకు శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారు. లడ్డు, పులిహోర వేలం రూ.9,90,000లకు చంద్రశేఖర్ దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పల వేలం రూ.2,55,000లకు రామారావు దక్కించుకున్నారు. జాయింట్ వీల్ వేలం రూ.17,25,000లకు రత్నం దక్కించుకున్నారు. తాయ్ బజార్ వేలం రూ.1,50,555లకు నరసింహ చారి దక్కించుకున్నారు.
ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, సోమేశ్, శివకుమార్‌లతో పాటు ధర్మకర్త మండలి సభ్యులు చంద్రశేఖర్, లక్ష్మీకాంతరావు, నిర్మల, రమేష్ యాదవ్, ఎల్లయ్య, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, కుమ్మరి మహేష్, దీపక్ గౌడ్, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ఎక్సిబిషన్ ప్రారంభించిన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 :

ప్రకాశం పంతులు నగర్‌లోని ప్రియదర్శిని మోడల్ హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. చిన్న వయసులోనే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి చూపుతూ కొత్త ఆలోచనలను ఆవిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశ భవిష్యత్తు వీరి చేతుల్లోనే ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్ సమీర్, అధ్యాపక బృందం, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, నారాయణ, షాకీర్, మల్లం శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు

-మంచాల మండలం ఆగపల్లి 191 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వెంచర్
-రోడ్డు వేసినా చోద్యం చూస్తున్న అధికారులు...!
-ఎట్టకేలకు కదిలిన యంత్రాంగం

మంచాల డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక ):-



రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం ఆగపల్లి గ్రామం సర్వేనెంబర్ 191 లోగల ప్రభుత్వ భూమిలో ఓ ప్రైవేట్ వెంచర్ యజమానులు కొంత భూమిని ఆక్రమించి రోడ్డు వేసే ప్రయత్నంలో భాగంగా గత సంవత్సరంలో మంచాల మండల రెవెన్యూ సిబ్బంది స్థానికుల సమాచారం మేరకు అక్కడ ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపే సూచిక బోర్డు పెట్టారు.కొద్దిరోజుల తర్వాత అక్కడినుండి ఆ బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తీసేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలుసుకున్నారు.బోర్డు ఏర్పాటుచేసిన స్థలంలో రోడ్డు పనులు కూడా పూర్తయ్యాయని గమనించిన అధికారులు ఎట్టకేలకు కళ్ళు తెరుచుకుని బుధవారం కొత్త బోర్డును ఏర్పాటు చేశారు.వెంచర్ యజమానులపై,రెవెన్యూ పనితీరుపై పలుమార్లు స్థానికులు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం







-గీతంలో ఆర్ట్ స్కేప్-25 పేరిట మూడు రోజుల వేడుకలు
-ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నృత్యం, సంగీతం, దృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం 'ఆర్ట్ స్కేప్-25'ను విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరిల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్' పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించింది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన 'మహాగణపతిం' కీర్తనతో ప్రారంభమై, ఒక శుభప్రదమైన, ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్, మృదంగంపై రామకృష్ణ, ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి, ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు. రెండవ రోజు, విద్వాన్ ఆనందు మురళి కర్ణాటక గాత్ర కచేరీతో ప్రారంభమైంది. ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన పదవవర్ణంతో కచేరీని ప్రారంభించారు. వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ, ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను, సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు. సదాబహార్ 'హరివరాసనం'తో ముగిసి, శాశ్వత ముద్ర వేసింది. మృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు. దీని తరువాత, విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది. ఆమె ప్రధాన అంశంగా 'నవరసమోహన'ను, ఆ తరువాత 'శ్రీరామచంద్ర కృపాలు' భజనను ప్రదర్శించారు. ఆమె భావప్రకటనతో కూడిన అభినయం, లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి. ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనాతో ముగిసి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది.
చివరి రోజు, దర్భా సోదరీమణులు- విద్వాన్ హరిణి, విద్వాన్ మృదురవళి అందించిన హృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది. వారి ప్రదర్శన స్పష్టత, సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలాపై విద్వత్ సాయి కిరణ్, వేణువు-కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు. విద్వత్ పి.బి.వైష్ణవి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్-25 ముగిసింది. ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది. కళాత్మక నైపుణ్యం, ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్-25 నిలిచింది. విద్యార్థులలో సాంస్కృతిక వారసత్వం, సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.

# భారతి నగర్ డివిజన్‌లో క్రిస్మస్ కేకుల పంపిణీ

-మత సామరస్యానికి నిదర్శనంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక





భారతి నగర్ డివిజన్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్ పరిధిలోని చర్చిల పాస్టర్లకు వార్డు కార్యాలయంలో క్రిస్మస్ కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 65 క్రిస్మస్ కేకులను పాస్టర్లకు అందజేసి, వారికి హృదయపూర్వకంగా మెరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రాంత ప్రజలకు సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని దీవెనలు కోరారు. ఈ కార్యక్రమం మత సామరస్యాన్ని, సోదరభావాన్ని మరింత బలపర్చే దిశగా దోహదపడుతుందని కార్పొరేటర్ తెలిపారు. క్రిస్మస్ కార్యక్రమం అనంతరం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ రోడ్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులను, కాంట్రాక్టర్లను ప్రశ్నించి, వేగంగా మరియు నాణ్యంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ 111 డివిజన్‌కు చెందిన పాస్టర్లు, ఎవాంజలిస్ట్ ప్రేయర్ ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు జేమ్స్, అమృత్ రావు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్‌తో పాటు మాణిక్యం, యేసురత్నం, నోబుల్ నిర్మల్ కుమార్, జాన్ ప్రభు, రమేశ్‌నాథ్ హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, నర్సింహ, పాపయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు ఆత్మస్థైర్యం జీవితంపై అవగాహన,పల్లె గడపకు ఎన్ఎస్ఎస్

మునగాల : డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో కె ఆర్ ఆర్ కోదాడ ప్రభుత్వం జూనియర్ ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేకంగా శీతాకాలపు శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. మారంరెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామాన్ని దత్తత తీసుకొని సేవలందించడం కోసం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని. దీని ద్వారా విద్యార్థులకు ఆత్మస్థైర్యం, జీవితంపై అవగాహన, పల్లె జీవితాలపై పట్టు, సంఘటితంగా ఎలా ఉండాలో, మానవీయ విలువలు ఎలా పెంపొందించుకోవాలో తెలుస్తుందని అన్నారు. ఈ వారం రోజులు గ్రామంలో శ్రమదానం, పరిశుభ్రత స్వచ్ఛత కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ సేవకులు నిర్వహిస్తారని ఇందులో గ్రామ యువత కూడా భాగస్వామ్యం అయితే మరింత ముందుకు వెళ్ళవచ్చును అన్నారు. సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. ఒకరికొకరు సహకరించుకోవడం వలన గ్రామఅభివృద్ధి విస్తరిస్తుంది అని అన్నారు. ఆత్మీయ అతిథి కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ. పల్లె గడపకు ఎన్ఎస్ఎస్ తరలిరావడం సంతోషమని, సమాజ అవసరాన్ని గుర్తించి విద్యార్థులు ముందుకెళ్లాలని అన్నారు. కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరాల వల్ల ప్రకృతి




వైపరీత్యాలను ఎలా ఎదుర్కోవాలో సంఘటితంగా కలిసి ఎలా జీవించాలో? విద్యార్థులకు తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, గ్రామ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, రంగస్థల కళాకారులు కొట్టు బాబు, వెంకటేశ్వర్లు, నరసింహపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ యువత, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24:

జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ లో 90.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ,



జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ జన్మదిన సందర్భంగా సన్మానం

- పట్టణాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అధికారి కి సన్మానం.
-పంతాటి రవీందర్,ఎం.ఏ. రషీద్

హుజురాబాద్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ జన్మదినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఆత్మీయతతో నిండిన వేడుకలకు వేదికైంది. పట్టణ ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శక పరిపాలన అందించాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్న కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు భూమి న్యూస్ & జాతీయ భూమి దినపత్రిక ఎడిటర్ పంతాటి రవీందర్తో పాటు సీఈఓ ఎం.ఏ. రషీద్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీకి గత ఏడాది కాలంగా ఎండి ఆయాజ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం మాత్రమే కాకుండా ఆదర్శనీయమని అన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సదుపాయాల్లో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే స్పందించి పరిష్కరిస్తూ, అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో నడిపిస్తూ పట్టణాభివృద్ధికి బలమైన పునాది వేశారని కొనియాడారు. సీఈఓ ఎం.ఏ. రషీద్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ ఒక క్రమబద్ధమైన, అభివృద్ధి దిశగా ప్రయాణించే పట్టణంగా రూపుదిద్దుకోవడంలో కమిషనర్ ఎండి ఆయాజ్ పాత్ర కీలకమని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను విని, వాటికి కార్యాచరణ రూపకల్పన చేయడం ద్వారా ప్రజాభిమానం సంపాదించారని చెప్పారు. ఇటువంటి అధికారులు జమ్మికుంటకు మరికొంత కాలం సేవలందించాలన్నదే పట్టణ ప్రజల ఆకాంక్షగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎండి ఆయాజ్ స్పందిస్తూ, తన జన్మదినాన్ని



పురస్కరించుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బంది అంకితభావం వల్లే అభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి, జమ్మికుంటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొని కమిషనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేతాజీ జూనియర్ కళాశాల 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నేతాజీ జూనియర్ కళాశాల 2026 నూతన క్యాలెండర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నేతాజీ వృత్తి విద్య కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్ రాబోయే 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ అభినందనీయమని పేర్కొన్నారు. సింగం భాస్కర్ వృత్తి విద్యకు సంబంధించిన కళాశాల ఆరంభింప చేయాలని భావించినప్పుడు నిజంగా కూడా ఒకవైపు విద్యను ప్రోత్సహింప చేయడంతో పాటు ప్రధానంగా విద్య అనేది ఉపాధికి తోడ్పడుతుంది ఉపాధికి తోడ్పడే ఆటువంటి వృత్తి విద్య కళాశాల ఏర్పాటు చేయాలని సంకల్పం అభినందనీయమని అన్నారు. దాదాపు 2 దశాబ్దాల నుండి భాస్కర్ కళాశాలలో బోధన సదుపాయం పొందే అటువంటివారు వేల సంఖ్యలో ప్రభుత్వపరంగా ఉపాధి పొందడమే కానీ స్వయం ఉపాధి పథకాలు పొందే విధంగా జీవితంలో స్థిరపడడం చాలా సంతోషకరమని తెలిపారు. భాస్కర్ నాకు అత్యంత సన్నిహితులు వారు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమం తనకు తాను ఉపాధి



పొందడంతో పాటుగా అందులో బోధకులుగా చేరినటువంటి వారికి తోడ్పడుతూ విద్యను అభ్యసించే వారికి కూడా జీవితంలో స్థిరపడే అవకాశం కల్పిస్తున్నందుకు అభినందనీయమని పేర్కొన్నారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మొట్టమొదటిసారిగా నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల స్థాపించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నసందర్భంగాక్యాలెండర్ఆవిష్కరించామన్నార ు. కళాశాలలో చదివిన విద్యార్థులు ఇంటర్లో మెడికల్ ఇంజనీరింగ్ కోర్సులు చేసి స్వయం ఉపాధి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సింగం గంగాధర్ రామాలయం మాజీ చైర్మన్ కమ్మరి శీను సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరిపురం జితేందర్ మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జానయ్య ఉన్నారు.

# రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో 97 రోజుల హుండీ లెక్కింపు





-రూ.28.51 లక్షల ఆదాయం నమోదు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో 97 రోజుల హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా మొత్తం రూ.27,20,447 ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఈవో లావణ్య తెలిపారు. అదే విధంగా భక్తులకు అందిస్తున్న అన్నదానం ద్వారా రూ.1,31,403 ఆదాయం లభించిందని, మొత్తం కలిపి దేవాలయానికి రూ.28,51,850 ఆదాయం నమోదైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, దేవదాయ శాఖ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తోషిబా కంపెనీ సహకారంతో ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ మానవీయ విలువలకు ప్రతీక





-70 చర్చీలకు క్రిస్మస్ కేకుల పంపిణీ శశిధర్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చీలకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ అసలైన సందేశమని తెలిపారు. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీగా ఏర్పడిన తర్వాత మొదటి పండుగగా క్రిస్మస్ రావడం విశేషమని, ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చీలకు ఫాస్టర్ల ద్వారా క్రిస్మస్ కేకులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్నా, మన్నే రవీందర్, మహేష్, ప్రవీణ్ ఈశ్వర్ రెడ్డి, చుక్కా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీధర్, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చర్చిల ఫాస్టర్లు పాల్గొన్నారు.

## రాజు వెడ్స్ రాంబాయి సినీ నటుడు కనకం వెంకట్ కు ఘన సన్మానం



హుజురాబాద్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో నటించిన కనకం వెంకట్ ను బుధవారం అయ్యప్ప స్వామి సన్నిధిలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి జయేందర్ మాట్లాడుతూ కనకం వెంకట్ ఈ ప్రాంతంలో పెద్దశీపల్లి గ్రామంలో జీవనం కొనసాగిస్తూ సినీ రంగంపై ఇష్టంతో షార్ట్ ఫిలిమ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి నేడు వెండితెర వరకు ఎదగడం గర్వకారణం అని అన్నారు.నేటి వరకు సుమారు 19 సినిమాలలో నటిస్తూ తనదైన శైలిలో సత్తా చాటుకున్నారు. కుబేర, స్కైలాబ్, ఇంటింటి రామాయణం, పొట్టేలు, పిట్ట కథల, మోతే వారి లవ్ స్టోరీ, ఇలాంటి అనేక సినిమాలలో ప్రధాన భూమిక పోషించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట హీరో షోరూం అధినేత రాజేంద్రప్రసాద్, జయ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రతాపరెడ్డి, పబ్బు శ్రీనివాస్, సామాజికవేత్త అంబాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లో సర్పంచుల పాత్ర కీలకం

-జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న.



హుజురాబాద్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచుల పాత్ర కీలకమని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు అన్నారు బుధవారం రోజున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన రాసపల్లి కోమల సదానందం దంపతులను మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు బుధవారం రోజున వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంభునిపల్లి గ్రామ ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాల పాటు గ్రామాన్ని గొప్పగా అభివృద్ధి పథంలో నడిపించి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 దండేపల్లి

దండేపల్లి మండలంలో విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎండి గౌస్ మొహిద్దిన్, మరియు ఎంబడి లక్ష్మయ్య సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న సందర్భంగా దండేపల్లి సెక్షన్ కార్యాలయంలో బుధవారం సిబ్బంది ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందించి వినియోగదారుల పదోన్నతలు పొందిన ఇరువురిని అభినందించారు. బదిలీ స్థానాలలో కూడా మెరుగైన సేవలందించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పలువురు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ రవీందర్ లైన్మెన్లు పూరెల్ల నాగన్న, నెల్కి మల్లేష్, వెంకటరెడ్డి కందే శ్రీధర్, ఏఎల్ఎంలు రవికుమార్ మహేందర్ రామ్మూర్తి అంజి మనోహర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**చండూరు, డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక**

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో క్రిబ్ ,క్రిస్మస్ ట్రీ అలంకరణలతో , శాంతా క్లాస్ వేషధారణలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కు బహుమతులను అందిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు నృత్య రూపకాల ద్వారా క్రిస్మస్ యొక్క జననము గురించి వివరించారు. అదేవిధంగా పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ జీసస్ యొక్క జీవన విధానం నిరాడంబరంగా అందరికీ ఆచరణీయంగా ఉన్నదని అన్నారు. సర్వ మతాలలో దేవుడు గొప్పవాడని, అందరూ దైవభక్తి కలిగి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపల్ రవికాంత్, వినయ్, స్వప్న మేరీ, నిరీక్షణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన గ్లోబల్ అభ్యాస స్కూల్ విద్యార్థిని



**లక్ష్మణ్ చందా మండల్ డిసెంబర్ 24 తెలంగాణ దినపత్రిక**

నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని రాచపూర్ గ్రామంలో గల గ్లోబల్ అభ్యాస్ స్కూల్ విద్యార్థిని బి. శ్రీ హర్షిని మంగళవారం జరిగిన అబాకాస్ జిల్లా స్థాయిలో విజువలైజేషన్ పరీక్ష లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయన్న, సార్ మాట్లాడుతూ ఈ పరీక్ష ఫలితాల్లో సెలెక్ట్ కావడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్,గణిత ఉపాద్యాయుడు భీంరావ్, విద్యార్థిని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలంగాణ ట్రాన్స్కో యూనియన్ వైస్ చైర్మన్ గా ఊట్ల ప్రభుదాస్ నియామకం..

**-శుభాకాంక్షలు తెలిపిన ట్రాన్స్కో ఉద్యోగులు..**

**వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక)**



వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ రామగుండం ట్రాన్స్కో లో విధులు నిర్వహిస్తూ, ఆర్టిజెన్స్ ఉద్యోగుల కోసం, రాష్ట్ర, జిల్లా పరిధిలో ట్రాన్స్కో ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ఓట్ల ప్రభుదాస్ ను తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో 15 35 యూనియన్ గుర్తించి, రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించింది.

అనంతరం ఊట్ల ప్రభుదాస్ మాట్లాడుతూ..తెలంగాణ ట్రాన్స్కో 15 35 యూనియన్ వైస్ చైర్మన్ గా రాష్ట్ర కమిటీ నన్ను ఎంపిక చేయడం జరిగిందని, గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్, రాష్ట్ర తెలంగాణ ట్రాన్స్కో నాయకులు కల్లపు శ్రీనివాస్ రెడ్డి, చందర్ సింగ్ రాష్ట్ర టీవీ జేఏసీ 15 35 అధ్యక్షులు నన్ను ఎంపిక చేసినందుకు వీరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి,నా వంతు కృషి చేస్తానని కార్మికుల సమస్యలపై పోరాటం ఆర్టిజన్స్ కన్వర్షన్ ఏపీఎస్పీ రూల్స్, ఇతర డిమాండ్స్ కోసం టీవీ ఈ ఏ జేఏసీ నాయకత్వంలో అందరం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తానన్నారు.

## కస్తూరి నర్సయ్య మృతి చాలా బాధాకరం

**-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.**



**చిలుకూరు డిసెంబర్ 24: ( తెలంగాణ పత్రిక )**

చిలుకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కస్తూరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని కస్తూరి నర్సయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కస్తూరి నర్సయ్య మృతి చాలా బాధాకరమని, పార్టీ ఒక ముఖ్య నాయకుడిని కోల్పోయిందని, రాజకీయాలకు వన్నె తెచ్చే వ్యక్తిగా, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాత్ర మరువలేమని, ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్యలతో పాటు గ్రామంలోని అన్ని పార్టీల కార్యదర్శులు అధ్యక్షులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక మోసాలు, బ్యాంకింగ్ సేవలపై అవగాహన



**ముధోల్:23డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

ఆర్థిక మోసాలు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లాదేవీల పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ మేనేజర్(ఎల్ డిఎం) రాం గోపాల్, టీజీబీ ఎడ్ బిడ్ బ్యాంక్ మేనేజర్ నరేష్ అన్నారు.బుధవారం మండలంలోని ఎడ్ బిడ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరా సత్యపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలు, పొదుపు అలవాట్లు, ఆర్థిక మోసాల పై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. దీంతో కేంద్ర సామాజిక భద్రత పథకమైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన కింద మంజూరైన గంట రాజు, బోడికే అనిత లకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కు ను అందజేశారు. భీమా పథకాలు గ్రామీణ కుటుంబాలకు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాసత్య సిబ్బంది వినయ్, మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నరసింహారెడ్డి



**వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,24 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికలు బుధవారం నిర్వహించారు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా హస్తాల్పూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి ఉపాధ్యక్షుడిగా దామరంచ సర్పంచ్ నాగమణి ప్రధాన కార్యదర్శిగా బానోత్ గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో బండ పోసాని పల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి మంగళపర్తి ఎలుక పల్లి అందుగులపల్లి ఎదులపల్లి చేరి లా సర్పంచులు పాల్గొన్నారు

## జీవాలకు టీకాలు తప్పనిసారి

**- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బలిక్ హైమద్,**




**ముధోల్:24డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

రైతులు జీవాలకు తప్పనిసారిగా టీకాలను వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బలిక్ హైమద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాలను సర్పంచ్ షబానా బేగం ఎజాజోద్దీన్ కలిసి వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విధిగా తమకు చెందిన పశు వులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు. పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, ఏడి సురేష్ కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్, డాక్టర్ రాజేష్,ఎల్ ఎస్ ఏ రమేష్, ఓ ఎస్ గంగాధర్, గోపాల మిత్రులు గణేష్, శివ, దత్తు,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా మురికికాలువల పూడికతీత పనులు




**ముధోల్:24డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా వార్డుల్లో గ్రామపం చాయతీ ఈవో అన్వర్అలీ ఆ ధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులచే బుధవారం ముమ్మరంగా మురికి కాలువల పూడికతీత పనులను చేపట్టారు. మురికి కాలువ లను శుభ్రం చేసి చెత్త చెదా రాన్ని తొలగించి మట్టిని డంపిం గ్ యార్డ్ కు తరలిస్తున్నారు. ఇంటింటా వచ్చే ట్రాక్టర్ లో తడి పొడి చెత్తను వేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపం చాయతీ సిబ్బందికి సహకరిం చాలని కోరారు. చెత్తను మురు గు కాలువల్లో వేయకుండా చె త్త బండి లోనే వేయాలని సూ చించారు. ప్రజల సహకారం తో పారిశుద్ధ్య పనులను యు ద్ధ ప్రాతిపదికన పూర్తి చేయ డానికి తమ వంతు గా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీ గా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్ల డించారు. ప్రజలకు ఇ బ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులతో నీటి సమస్యలను తీర్చడం జరుగుతుందన్నారు.

## ప్రజా సేవకి జీవితం అంకితం

**-బీజేపీ నాయకులు ఆకుల కిషన్**



**ముధోల్:24డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

ప్రజాసేవకే జీవితం అంకితమని బీజేపీ యువ నాయకులు ఆకుల కిషన్ అన్నారు. ముధోల్ మండలం ఆష్ట గ్రామంలో రానున్న వేసవికాల దృశ్య తాగునీటి సమస్యను నివారించేందుకుగాను ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారం గత స్థానిక ఎన్నికల్లో ఓటమి పాలైన ఆకుల కిషన్ తాము ఎన్నికలలో ఇచ్చిన హామినీ ఓటమి పాలైనా కూడా నిలబెట్టుకునేందుకు కొన్ని గ్రామ వార్డులలో బోరు మోటార్లను వేయించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్న తాను ప్రజలకు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షంగా ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సర్వసాధారణం అని, ప్రజల్లో సమస్య అనేది లేకుండా చేయడమే తన ధ్యేయంగా భావిస్తున్నట్టు ఆకుల కిషన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సంతోష్,సురేఖ, సలీం,సాయి కిరణ్ లతో పాటు బీజేవైఎం ప్రధాన కార్యదర్శి స్వరాజ్, నవీన్ రెడ్డి, విజయ్ రెడ్డి, ఎడ్ల మనోహర్,విజయ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ కేర్ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్లో మెగా ఉచిత వైద్య శిబిరం







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

వృద్ధుల సహాయం- సంరక్షణ కోసం రూపొందించిన అత్యున్నతమైన కార్యక్రమ “గోల్డెన్ కేర్“ (గోల్డెన్ కేర్) అందులో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆలోచన దృక్పథంతో (రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ( ఆర్ కె ఎస్ సి )) సంయుక్తంగా బుధవారం లక్ష్మీ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్లో 3వ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హాజరయ్యారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 244 మంది వృద్ధులకు సమగ్ర వైద్య సేవలు అందించారు.

+జువీజాూ=జు జిమ్ కేర్ పాలోమీ, సోలి ఐ కేర్, సౌజన్య డెంటల్, మా ఈ.ఎన్ టి వారి సహకారంతో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్రీ ఆప్తాల్మాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులు సంప్రదింపులు జరిపారు. అలాగే ఈసిజి, రక్తపోటు (బీపీ) రాండమ్ బ్లడ్ షుగర్ వంటి కీలక రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం పట్ల తమ అంకితభావాన్ని ఈ సందర్భంగా అధికారులు పునరుద్ఘాటించారు. ఈ గొప్ప చొరవ కింద ఒకే చోట అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించినందుకు లబ్ధిదారులు రాచకొండ కమిషనరేట్‌కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు మల్కాజిగిరి డీసీపీ సి.హెచ్. శ్రీధర్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకట రమణ, కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, ఉమెన్ సేఫ్టీ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్కెఎస్సి జాయింట్ సెక్రటరీ శ్రీమతి రాధికానాథ్, ఆర్కెఎస్సి చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి, కె. సూర్యనారాయణ, కుషాయిగూడ, నెరేడ్‌మెట్, చర్లపల్లి, జవహర్నగర్, కీసర సిఐలు, షి టీమ్ సిఐలు ఎం ముని, అంజయ్యలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# రామంతపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకటరావు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

రామంతపూర్ డివిజన్‌లోని అన్ని కాలనీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో కలిసి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రస్తుతం కొనసాగుతున్న పనులు రాబోయే రోజుల్లో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకటరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రామంతపూర్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక కీలక పనులు పూర్తిచేశామని తెలిపారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు డ్రైనేజీ త్రాగునీరు శానిటేషన్ వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు. కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ, డివిజన్‌లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, అయితే ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర స్థితిలో ఉన్న కరెంట్ పోల్స్ సమస్యపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని గమనించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచఎంసీ ఇంజినీరింగ్, శానిటేషన్, వాటర్ వర్క్స్, ఎంటమాలజీ, పోలీస్ శాఖ హార్టికల్చర్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తదితర అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల విజేతకు సత్కారం

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి

అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ధ్యామని భూపతి గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎలక్షన్ లో పాల్గొని వార్డు మెంబర్ గా విజయం పొందిన శుభ సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మైనార్టీ నాయకులు కాలనీవాసులందరూ కలిసి సన్మానించారు.





# మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

## -:కలెక్టర్ డాక్టర్ సత్య శారద





నల్లబెల్లి డిసెంబర్ 24, తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు, అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు తో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు. గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు.అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ముత్తంగి గ్రామంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్రిస్మస్ పండుగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏసు క్రీస్తు జన్మను స్మరించుకునే ఈ పవిత్ర పండుగ ప్రేమ, దయ, శాంతి, సోదరభావం వంటి మానవీయ విలువలను బోధిస్తుందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని నక్షత్రాలు, రంగురంగుల దీపాలు, క్రిస్మస్ చెట్లతో సుందరంగా అలంకరించారు. విద్యార్థులు సాంటా క్లాజ్ వేషధారణలో పాల్గొని ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సందడి చేశారు. ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# భిక్కనూరు మండలంలో పంచాయతీ కార్యదర్శుల 'ఇష్టారాజ్యం'.. పట్టించుకోని ఉన్నతాధికారులు!



భిక్కనూరు ,డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు వివాదాస్పదంగా మారింది. గత రెండు ఏళ్లుగా పాలకవర్గాలు లేకపోవడంతో, క్షేత్రస్థాయిలో కార్యదర్శులు అడిగేవారు లేక తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

## – జంగంపల్లిలో కార్యదర్శి వర్సెస్ పాలకవర్గం

జంగంపల్లి గ్రామ పంచాయతీలో పరిస్థితి మరింత ముదిరింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం, కార్యదర్శి బాబు పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోన్నట్లుగా వినికిడి పనుల నిర్వహణలో పారదర్శకత లేదని, రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందంటూ పాలకవర్గ సభ్యులు ఆయన్ని నిలదీశారు అని తెలిసింది. నిధుల మళ్లింపు, పనుల్లో జాప్యంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడంతో పంచాయతీ కార్యాలయం కాస్త ఉద్రిక్తత నెలకొంది.

## – పెద్దమల్లారెడ్డిలో 'నిబంధనల' ఉల్లంఘన

ఇక పెద్దమల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరు మరీ భిన్నంగా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెట్టి పథకాల అమలులో పక్షపాతం చూపడం వంటి విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల కంటే తన సొంత నిర్ణయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## –నిద్రవస్థలో జిల్లా అధికారులు

మండలంలో ఇంత జరుగుతున్నా జిల్లా స్థాయి అధికారులు మాత్రం 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తుండటం గమనార్హం. ఫిర్యాదుల పరంపర కొనసాగుతున్నా, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడంతోనే కార్యదర్శులు బరితెగిస్తున్నారని సామాన్య ప్రజలు వాపోతున్నారు.

## –కొత్త పాలకవర్గాల రాకతోనైనా మార్పు వస్తుందా?

గత రెండేళ్లుగా పాలకవర్గం లేని లోటును ఆసరాగా చేసుకుని చక్రం తిప్పిన అధికారులు, ఇప్పుడు కొత్త పాలకవర్గాల రాకతోనైనా తమ పద్ధతి మార్చుకుంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ పెరిగితేనే గ్రామాల్లో పాలన గాడిలో పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ం

# గ్రామ అభివృద్ధి సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ తోనే సాధ్యం

–చేరాల రాజాగౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ సర్పంచిగా మల్లు గారి పద్మ నర్సగౌడ్ ను గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు మల్లు గారి పద్మ నర్సాగౌడ్ లను చేరాల రాజాగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ మద్దతు లేకుండా రూపాయి ఖర్చు పెట్టకుండా ""సేవ కోసం వస్తున్నాను పైసా ఖర్చు పెట్టను ఆశీర్వదించండి"" అంటూ ఎన్నికల బరిలోకి దిగి ""బ్యానర్లు మైకులు"" లేకుండా పద్మ నర్సగౌడ్ 2483 ఓట్ల భారీ మెజారిటీనీ గ్రామ ప్రజలు కట్టబెట్టారు మన గ్రామ అభివృద్ధి జరగాలంటే మల్లు గారి పద్మా నర్సగౌడ్ గెలవాలని దృఢ సంకల్పంతో గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు నేడు మన గ్రామానికి అవసరాలు ఏమి ఉన్నాయో గ్రామ పెద్దలతో చర్చించి ఆలోచించి రాబోవు ఈ ఐదు సంవత్సరాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు గ్రామానికి తెచ్చి పనులు పూర్తి చేసి రాష్ట్రంలోనే గంభీరావుపేట అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతారని ఆశిస్తున్నాను ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి తోపాటు 16 వార్డు మెంబర్స్ సర్పంచ్ కు అందరికి కూడా శుభాకాంక్షలు తెలుపుచున్నాను సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ కలిసి పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు

# పలు కాలనీలలో 1,70,0000/- లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు

–ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 1,70,0000/- లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఈ



రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మోర మల్లారెడ్డి, దేవిరాజ్, అంజయ్య గౌడ్, శివరాం ప్రసాద్, పంగ యాకుబ్, బాలనరసింహ, యాదగిరి, ఎల్లయ్య, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, భానురి రాకేష్, బలవేణి రాజు, శ్యామ్ పాత్రో, సాయి, నిఖిల్, చారి, బాలయ్య గౌడ్, నరహరి, కుమార్, ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, లింగం, జైపాల్, సామ్ సన్, అజయ్, కిరణ్, భాగ్యమ్మ, జ్యోతి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



పనుల వివరాలు:-

1.రాజీవ్ నగర్ కాలనీ చర్చి గల్లీ గడ్డమీద
2.కైలాసగిరి 30 ఫీట్ రోడ్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర
3.హెచ్ బీ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వార్డు కార్యాలయం వెనకాల
4.కృష్ణానగర్ రోడ్ నెంబర్ 5ఖ
5.కృష్ణానగర్ రోడ్ నెంబర్ 3
6.న్యూ నరసింహ నగర్ వాగ్దేవి స్కూల్ దగ్గర
7.ఓల్డ్ మీర్పేట్ రామకృష్ణ స్కూల్ ఎదురు గల్లీ
8.నరసింహనగర్ ఎనుముల మహేష్ గల్లీ.
9.ఓల్డ్ మీర్పేట్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం....

# అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠా అరెస్ట్



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక)

మియాపూర్ పోలీసులు, ఎస్ఓటీ శంషాబాద్ బృందంతో కలిసి హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాను అదుపులోకి తీసుకుని, ఇద్దరు నవజాత శిశువులను రక్షించారు. పదకొండు మంది సభ్యులతో కూడిన మానవ అక్రమ రవాణా ముఠా కార్యకలాపాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు, ప్రధాన నిందితుల మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారి సహచరులతో కలిసి పట్టుబడ్డారు. నిందితుల వివరాలు :

(1) వేములబాబు రెడ్డి, వయస్సు 49 సంవత్సరాలు, ఆర్/ఓ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎన్/ఓ కడప జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.
(2) వెంకిపల్లి గంగాధర్ రెడ్డి, వయస్సు 39 సంవత్సరాలు, ఆర్/ఓ సెకండ్ బాద్, ఎన్/ఓ తూర్పు గోదావరి జిల్లా,ఆ్రా రాష్ట్రం.
(3) శ్రీమతి దారం లక్ష్మి, వయస్సు 28 సంవత్సరాలు, ఆర్/ఓ. మణుగూరు (గ్రామం), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
(4) రామ్ హరి రాయ్, వయస్సు 37 సంవత్సరాలు, ఆర్/ఓ జీడిమెట్ల ఎన్/ఓ (గ్రామం), శివన్ (డీ), బీహార్ రాష్ట్రం.
(5) కుమ్మరి హర్ష రాయ్, వయస్సు 31 సంవత్సరాలు, ఆర్/ఓ ప్రశాంత్ నగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
(6) సంగీతా దేవీ, వయస్సు 33 సంవత్సరాలు, ఆర్/ఓ రింగ్ బస్తీ, జగద్గిరిగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
(7) గూడెపు సుజాత, వయస్సు 40 సంవత్సరాలు, ఆర్/ఓ నారపల్లి, హైదరాబాద్. ఎన్/ఓ కర్నూలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.
(8) సూరబోయిన అనురాధ, వయస్సు 55 సంవత్సరాలు, ఆర్/ఓ సెకండ్ బాద్, ఎన్/ఓ సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
(9)ఎనరపు జ్యోతి, వయస్సు 35 సంవత్సరాలు, ఆర్/ఓ బేగంపేట, హైదరాబాద్, ఎన్/ఓ నల్గొండ.
(10) వి.మాధవి, వయస్సు 28 సంవత్సరాలు, ఆర్/ఓ. చింతల్, హైదరాబాద్
(11) పోతులశోభ, వయస్సు 44 సంవత్సరాలు, ఆర్/ఓ ముషీరాబాద్. ఎన్/ఓ, నాగర్కర్నూల్ జిల్లా.
(12) నిందితులపై గతంలో నమోదైన కేసులు :

ఎ్ ఐ నం పీఎస్ పేరు, క్రైమ్ నంబర్ మరియు సెక్షన్ ఆఫ్ లా నిందితుల పేర్లు 1 అల్వాల్
(1) సీ ఆర్. నం. 72/2020, యు/ఎస్ 363, 370, 420, ఆర్/ఓ 34 ఐపీసీ సెక్షన్ 80, 81 జేజే చట్టం 2015, బాబు రెడ్డి, దేవరకొండ,
2) సీఆర్. నం.170/2021, యు/సెక్షన్ 80, 81 జేజే చట్టం 2015, బాబు రెడ్డి,
(3) ఆర్ జీ ఐ ఏ, (4) 174/2018, యు/ఎస్.81జే జే చట్టం, గంగాధర్ రెడ్డి,అల్వాల్ 72/2020, యు/ఎస్.363, 370, 420 ఔ/ఓ.34 ఐపీసీ, 80, 81 జేజే చట్టం, 2015, గంగాధర్ రెడ్డి మరియు నాగ లక్ష్మి, (5) జగద్గిరిగుట్ట 629/2025, యు/ఎస్.82 జేజే చట్టం, 2025, చట్టం. గంగాధర్ రెడ్డి. (6) బాలాపూర్ 310/2018, యు/ఎస్.363 ఐపీసీ గంగాధర్ రెడ్డి. (7) గోపాలపురం 147/2025, యు/ఎస్.61, 316, 335, గంగాధర్ రెడ్డి మరియు(8) హర్ష రాయ్ బీఎస్ఎన్ చట్టం, 2023లోని 336 మరియు 340 మరియు సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021లోని సెక్షన్.38, 39 మరియు 40. గోపాలపురం. 150/2025, యు/ఎస్.61, 308 (2), 316, 318 (4), 335, 336, 340, 111 ఆఫ్ బీఎన్ఎస్, 2023 మరియు సెక్షన్.38 39, 40 ఆఫ్ సరోగసీ (రెగ్యులేషన్) చట్టం, 2021. గంగాధర్ రెడ్డి (9) గోపాలపురం. 151/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 111 బీఎన్ఎస్ మరియు సెక్షన్. సరోగసీ (నియంత్రణ) చట్టంలోని 38, 39 మరియు 40. గంగాధర్ రెడ్డి. 10. గోపాలపురం 11. 152/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 111 ఆఫ్ బీఎన్ఎస్, 2023 గంగాధర్ రెడ్డి. గోపాలపురం. 153/2025, ఖ/ం.61 (2), 316 (2), 318 (4), 111, 335, 336, 340 బీఎన్ఎస్ మరియు సెక్షన్.38, 39 మరియు 40 ఆఫ్ సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021, గంగాధర్ రెడ్డి. 12, గోపాలపురం, 154/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 111 ఆఫ్ బీఎన్ఎస్ , 2023. గంగాధర్ రెడ్డి,13, గోపాలపురం. 155/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 336, 111 ఆఫ్ బీఎన్ఎస్, 2023. గంగాధర్ రెడ్డి. 14, గోపాలపురం, 156/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 111, 335, 336, 340 బీఎన్ఎస్ మరియు సెక్షన్. సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021లోని 38, 39 మరియు 40, గంగాధర్ రెడ్డి, 15, గోపాలపురం, 157/2025, యు/ఎస్.61 (2), 316 (2), 318 (4), 111, 335, 336, 340 బీఎన్ఎస్ సెక్షన్. సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021లోని 38, 39 మరియు 40 గంగాధర్ రెడ్డి. 16, చాంద్రాయణగుట్ట 109/2025, యు/ఎస్.363 ఐపీసీ, గంగాధర్ రెడ్డి 17, గాంధీ నగర్, 1259/2014, జేజే చట్టం యొక్క యు/ఎస్.81, గంగాధర్ రెడ్డి, 18,త్రినగర్, 363/2017, యు/ఎస్.42,419,506 ఆర్/ఓ.34 ఐపీసీ, సెక్షన్.80&81 జేజే చట్టం, 2015, గంగాధర్ రెడ్డి. 19, డోంబివిలి, ముంబై 2024, నాగ లక్ష్మి. 20 ఐక్రోహిలి, ముంబై, 2024,
హర్ష రాయ్, నిందితుడి ఎమ్ఓ :

అక్రమంగా పసికందులను సేకరించి విక్రయించాలనే ఉమ్మడి ఉద్దేశంతో నిందితులు ఒక వ్యవస్థీకృత ముఠాను ఏర్పాటు చేసుకున్నారు. వారి నేరపూరిత కుట్రను ముందుకు తీసుకువెళ్లేందుకు, వారు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తమ నవజాత శిశువుల ప్రాథమిక అవసరాలను తీర్చలేని పేద కుటుంబాలను గుర్తించి, ఆకర్షణీయమైన మొత్తాలను అందించడం ద్వారా వారి శిశువులను విక్రయించడానికి వారిని ప్రేరేపిస్తారు. అటువంటి దుర్బల కుటుంబాల నుండి చట్టవిరుద్ధంగా శిశువులను సేకరించిన తరువాత,నిందితులు చట్టవిరుద్ధంగా శిశువులను అవసరమైన సంపన్న కుటుంబాలకు వ్యవస్థీకృత గొలుసు ద్వారా పెద్ద మొత్తాలకు విక్రయిస్తారు, తద్వారా సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలను చట్టవిరుద్ధమైన లాభం కోసం దోపిడీ చేస్తారు. నిందితుడు వి.బాబు రెడ్డి దమ్మాయిగూడ, కాప్రా నివాసి, ఐవీఎఫ్ ఏజెంట్గా పనిచేస్తున్నాడు. గతంలో సూర్యాపేట జిల్లా అల్వాల్ పీఎస్, సైబరాబాద్, దేవరకొండ పీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు వి.గంగాధర్ రెడ్డి ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా మెట్టుగడ్డ, సెకబాద్ నివాసి. సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ పరిధిలోని పద్దెనిమిది కేసుల్లో ఇతడు ప్రమేయం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుత నేరంలో, నిందితుడు గంగాధర్ రెడ్డి తన సహచరులైన లక్ష్మీ & సంగీత, హర్షా రాయ్, హర్షా రాయ్ ల వద్దకు వెళ్లి గుజరాత్లోని అహ్మదాబాద్లోని అహ్మదాబాద్లో మధ్యవర్తుల ద్వారా బయోలాజికల్ తల్లిదండ్రులకు మొత్తాలను చెల్లించి, తరువాత హైదరాబాద్లో సంతానం లేని జంటలకు పెద్ద మొత్తానికి విక్రయించడానికి శిశువును సేకరించాడు. అదే విధంగా, బాబురెడ్డి గంగాధర్ రెడ్డిని సంప్రదించి, అతని సహచరులు గుండె సుజాత, అమ్మురాధ, జ్యోతి, మాధవి మరియు శోభను సంప్రదించి, హైదరాబాద్లోని పేద దంపతులకు శిశువును అధిక మొత్తానికి విక్రయించడానికి దళారులకు చెల్లించి సిద్దిపేట జిల్లా రామన్పేట నుండి పసికందును సంపాదించాడు. పసికందులను విక్రయించే ప్రక్రియలో నిందితులను ఎస్ఓటీ, సైబరాబాద్, మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. రక్షించబడిన (02) శిశువులను సురక్షిత కస్టడీ కోసం అమీర్పేటలోని శిశు విహార్కు అప్పగించారు.

శ్రీమతి రితిరాజ్, ఐపీఎస్, డిసిపి, మాదాపూర్ జోన్, సైబరాబాద్ ఆధ్వర్యంలో అరెస్టులు జరిగాయి; బి. రాజేష్, డిసిపి, శంషాబాద్; పీ. శోభన్ కుమార్, డిసిపి , ఎస్ ఓ టి, మాదాపూర్. ఈ మంచి పనిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు..

# క్రెడా ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం

**-చండీ మంత్రాలయంలో క్రెడా సభ్యులు అయి ఉండి నూతనంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులకు సత్కారం**

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 24, (తెలంగాణ పాత్రిక )

గ్రామాలు కలలుగన్న స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని సర్పంచ్లుగా ప్రజా సేవకులుగా గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నుకోవడం జరిగింది గ్రామపంచాయతీ అనంగానే నేనే పెద్ద అన్ని నేను చెప్పిందే నడవాలి. ఎవరు నాకు ఎదురులేరు అన్ని నేనే అనుకుంటే పొరపాటే మీ భుజస్థండాలపైన గ్రామ ప్రజలు బరువు బాధ్యతలు గౌరవం మర్యాద అధికారం కట్టబెట్టడం జరిగింది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రథమ పౌరులు అనగానే నేనే పెద్ద అని కాకుండా గ్రామానికి మొదటి సేవకునిగా ఉంటానని , గ్రామంలో అందరూ నా కుటుంబ సభ్యులేనని అందరూ నాకు సమానమేనని నేను అందర్నీ కలుపుకొని కలిసి ముందుకు నడుస్తానని గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని ఎవరైతే అనుకొని ముందుకు వెళ్తారో...వారు ముందు ముందుకు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉంటారని అందరి మన్ననలు పొందుతారని కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్



అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ క్రెడా సన్మాన కార్యక్రమంలో నూతన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రెడా కార్యవర్గం గౌరవ సభ్యులు అందరూ ప్రేమతోని హృదయపూర్వకంగా నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి తేజ గౌడ్, సంజీవరెడ్డి , సదర్ నాయక్, కృష్ణాజి రావు, నరేష్, శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ శ్రావణ్ గౌడ్ , వార్డు సభ్యులు ఎల్లారెడ్డి , విట్టల్ శ్రీనివాస్, నరేష్ రెడ్డి ,బాలు నాయక్ లింగా రెడ్డి, దశరథ నాయక్, నూతన ప్రజాప్రతినిధులకు..క్రెడా అధ్యక్షులు నర్సాగౌడ్ ఉపాధ్యక్షులు దేవదాస్ కార్యదర్శి రామచంద్రనాయక్ కోశాధికారి రాజలింగం, రాజ్ కుమార్, మాజీ అధ్యక్షులు గంజి సతీష్, బద్దం రాజు, మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్, ప్రేమ్ నాయక్ , దశరథ్ రెడ్డి, శంకర్ గౌడ్, జగదీష్ యాదవ్, భూమేష్ యాదవ్, సంజీవరెడ్డి, మచ్చ రాజయ్య, లింగం యాదవ్, బోడ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య సేవలు





**-మాడ్గుల ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ వినయ్ సాగర్.**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

మాడ్గుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి నాలుగు రోజులుగా దాదాపు 2200 మందికి పైగా హాజరవ్వగా.1486 మందికి ఉచిత కంటి పరీక్షల నిర్వహణ,950 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ,90 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాన్ని మాడ్గుల ఎంపిడిఓ విజయలక్ష్మి మరియు ఎమ్మార్వో వినయ్ సాగర్, ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాడ్గుల మండల కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కంటి వైద్యం పై అవగాహన కల్పిస్తూ,పేద ప్రజలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తూ, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేస్తున్న టాస్క్ సిఓఓ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవ దృక్పథం నిజంగా ప్రశంసనీయం అని,వారి సేవలను మాడ్గుల మండల ప్రతి ఒక్కరు విజయవంతంగా వినియగించుకోవాలని తెలుపుతూ, ఇంత మంది పేద ప్రజలకు సేవ చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇంకా గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలని తెలియజేశారు. క్యాంప్ నిర్వహణ గురించి ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు మాడ్గుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి వస్తున్న స్పందన సంతోషకరమని, నిరుపేదల కళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలుపుతూ శిబిరానికి దాదాపుగా 750 మందికి పైగా హాజరవ్వగా, 506 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగిందని,30 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారని పేర్కొన్నారు,అదే విధంగా ఈ శిబిరం ఈ నెల 29 సోమవారం వరకు కొనసాగుతుందని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, యాదయ్య, రఘు,రవి యాదవ్,శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, తదితరులు ఉన్నారు.

# నేడు క్రిస్మస్ పండుగ, క్రీస్తు సందేశం అనుసరణీయం!

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జీసస్ ఏనెలలో, ఏ తేదీల్లో జన్మించాడు స్పష్టత లేదు నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్ డిసెంబర్ 25వ తేదీన వ తేదీన ఈ క్యాలెండర్ అనుసరించి నిర్ణయించాలనే విషయంలో తూర్పు క్రైస్తవు ల్లో కొందరికి, జూలియన్ క్యా లెండర్ వైఫ్ ఉన్న మొగ్గుతో సరిగ్గా ఏ తేదీన జన్మించాడు అదే తేదీన పండుగ జరుపు కోవాలని క్రిస్మస్ కు ప్రధాన కారణం దేవుడు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి వచ్చాడన్న కారణంగా క్రిస్మస్ జరుపుకోవాలని ,అదే క్రీస్తు పండుగ ఉద్దేశమని వాదన ఉంది.క్రిస్మస్ పండుగ నిర్వ హణ లో కొన్ని పాత, కొత్త పద్ధతులను అనుసరిస్తారు. కొన్ని లౌకిక పద్ధతులను కూడా అనుసరిస్తారు .ఆధునిక ప్రాంతాల్లో బహుమతులు ఇవ్వడం,డిసెంబర్ 1 నుంచి లెక్కించడం ఆకు పచ్చని ఆకులతో రింగు తయారు చేసి కానీ, 5 కొవ్వొత్తుల ను వెలి గించడం క్రిస్మస్ రోజు సంగీ తం, గీతలాపన, క్రిష్టింగల్ అనే కొవ్వతిని వెలిగించడం, క్రీస్తు జననానికి సంబంధించిన ప్రార్థనలు, అలంకరణలు ప్రదర్శించడం జరిగింది. దీనికి తోడు ఒకదానికి ఒక్కటీసంబం ధంలేని శాంతా క్లాజ్ ప్రదర్శన సైంట్ నికోలాస్ వంటి



పాత్ర, పిల్లలకు బహుమతులు ఇవ్వడం వివిధ సంస్కృతలతో కూడిన జానపద కథల్లో క్రిస్మస్ బాగమయింది .బహుమతులు ఇవ్వడం అలంకరణ చేయ డం తో ఆర్థిక లావాదేవీలు పెరుగుతున్నాయి. పలు దేశా ల ఆర్థిక వ్యాపార అభివృద్ధికి ఈ ప్రక్రియలు మూలములకు విస్తరించాయి క్రీస్తు చెప్పిన క్ష మ గుణం, ప్రేమ, పరిశుద్ధ మా నవతావాదం పగవాన్ని ప్రేమిం చే తత్వం విస్తృతం అవ్వాలి. మహాత్మాగాంధీ జీవితం పై క్రీ స్తు బోధనలుప్రభావితంచూపా యి నేటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఏసుప్రభు అం దించిన ప్రేమ తప్పని అనుస రణీయం.కరుణక్షమగుణం,పాపులను క్షమించుట తన రక్తం తో శుద్ధి చేసి ప్రపంచాన్ని నడి పించడమే క్రీస్తు బోధనలు ఉద్దేశం.

# అధికార పార్టీ ప్రలోభాలకు తలగి పార్టీ లుమారవద్దు

**–కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి , డిసెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలోబీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గి.పార్టీ మారవద్దని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వెలమ కన్వెన్షన్ హాల్లో బుధవారం బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు నయా పైసా మంజూరు చేయలేదని విమర్శించారు. వచ్చే రెండేళ్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు విడుదల చేయబోదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వమే పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేస్తుందన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని సర్పంచులుగా గెలిపించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదర్శంగా నిలవాలని సూచించారు. కేసీఆర్ చూపిన బాటలో నడిచి పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన – మధుకర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గట్టయ్య పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ శిక్షణ



కామారెడ్డి , డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కామారెడ్డి జిల్లాలోనినిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి శిక్షణ ఇస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వర రావు పేర్కొన్నారు. ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లో ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ను ప్రారంభించినట్లు చెప్పారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుందని, తగినంత చదువు, నైపుణ్యం లేక చాలామంది ఉద్యోగం పొందలేకపోతున్నారని తెలిపారు. అలాంటి వారి కోసం రెసిడెన్షియల్ ఒకేషనల్ స్కిల్ లో శిక్షణ ఇవ్వడానికి ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫౌండేషన్ లో విద్యార్థులకు ప్రత్యేక వసతి సౌకర్యంతో పాటు శిక్షణ సమయంలో భోజనం సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం గుర్తింపు పొందిన సర్టిఫికెట్ జారీ చేయడమే కాకుండా ఉద్యోగం ఇప్పించుటలో మద్దతు తెలపడం జరుగుతుందని పేర్కొన్నారు.

# వార్త కథనాలు వచ్చిన -ఆగని బ్లాస్టింగ్?

-పట్టించుకోని అధికార యంత్రాంగం



**అబ్దుల్లాపూర్ మెట్ డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక):**
అబ్దుల్లాపూర్మెట్ మండల్ మాజీద్ పూర్ గ్రామం సర్వేనెంబర్ 120,121,122 లలో ఎస్ఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న వెంచర్లో అధికారులు ఆపిన ఆగని బ్లాస్టింగ్,స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి సమీపంలో భారీ పేలుళ్లు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇండ్ల పై కప్పులు,గిన్నెలు కూడా కంపనాలు అనుభవిస్తున్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,పెద్ద పెద్ద భారీ బండరాలను పేల్చడంలో పరిమితికి మించి పేలుడు పదార్థాలను వినియోగించడంతో పాటు సుమారు పది అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం నిర్దేశించినల ప్రకారం నివాసాలకు ప్రాంతాలకు దూరంగా మాత్రమే నియంత్రిత బ్లాస్టింగ్ కి అనుమతులు ఇవ్వాలి.గ్రామం దగ్గర ప్రాంతంలో వెంచర్ కు అనుమతులు ఎలా జారి అయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామ ప్రజలకు రోజు బీకర శబ్దాలు వినిపిస్తున్నాయి.పిల్లలు చదువుకోలేని పరిస్థితి,బాలింతలు ఇండ్లలో ఉండలేని పరిస్థితి,వృద్ధులు పారిశుద్ధలకు అసహనంగా ఉన్నారు.ఏ సమయంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని స్థానిక ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు రెవెన్యూ,మైనింగ్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,పోలీసులు స్పందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.అనధికారిక బ్లాస్టింగ్ తక్షణం ఆపీ అనుమతుల ప్రక్రియను దర్యాప్తు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పట్టించుకోని అధికారులు గ్రామ ప్రజలు అగ్రహంతో ఉన్నారు.ఆపిన ఆగని బ్లాస్టింగ్ను తక్షణం ఆపి అనుమతుల ప్రక్రియను దర్యాప్తు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల భద్రత కంటే వెంచర్ నిర్వాహకుల భద్రత ముఖ్యమైనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.వెంటనే స్పందించి అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సంగారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సంగారెడ్డి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**
సంగారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వ్యర్థనూరు గ్రామ సర్పంచ్ పంబళ్ల జ్యోతి దుర్గా ప్రసాద్ లను శాలువతో పూల బొకేతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ గారు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గార్లను మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఎస్పి శంకర్ గారు రవీందర్ సదానంద్ ఏఎంసీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన సర్పంచ్లకు అందరికీ భక్తి వెంకటయ్య గారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విలేజ్లో అందరూ కలిసి ఊరు బాగుపడేలా చూసుకోవాలని ఆయన తెలపడం జరిగినది. మంచి మంచి పనులు చేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని నేనే సర్పంచ్ను అని రీతిలో వ్యవహరించాలని ఆయన సర్పంచులకు విజ్ఞప్తి చేశారు. సర్పంచులు అందరు ఉంటారు కానీ అందులో కొంతమంది మాత్రమే పనులు చేస్తారు వారందరూ కూడా పనులు చేసి చూపించి మేము సర్పంచ్లం అని చూపియ్యాలని ఆయన సవాల్ విసిరారు.

# సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ





- ఈనెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి : కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.
- సామాజిక సమానత్వం కోసం కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు

**సంగారెడ్డిడిసెంబర్ 24(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**
కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు.సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనను పూర్తిగా అగ్రవర్ణాల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు.బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలనిఅధికారులకు ఆయన సూచించారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణంలో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగా నిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు. అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం కోహిర్ మండలంలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని కమిషన్ చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబుకు అధికారిక లాంఛనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, న్యాయం, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ,ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి యాభై లక్షల రూపాయలు విలువ చేసే నిషేదిత గంజాయిని పట్టివేత

-వాహన తనిఖీలో పట్టుకున్న భద్రాద్రి జిల్లా పోలీసు మరియు తెలంగాణ ఈగల్ ఫోర్స్



**తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 24**
దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్యుతాపురం క్రాస్ రోడ్ లో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో నిర్వహించిన వాహన తనిఖీలో రాజమండ్రి వైపు నుంచి సతుపల్లి వైపు వెళ్తున్న టి.ఎన్ 73 ఎ.డి 9515 నెంబరు గల లారీ మరియు ఎం.ఎచ్ 14 ఇ.సి 5834 నెంబరు గల మారుతి సుజుకి ఏర్టిగా కారు, ఇట్టి కారుకు ఒక నకిలీ నెంబర్ ప్లేట్ : ఎ.పి 14 ఇ.సి 5834 ను ఆపి తనిఖీ చేయగా మొత్తం 152 గంజాయి ప్యాకెట్లు ఒక్కొక్కటి సుమారు 2 కిలోల బరువు మొత్తం నికర బరువు 304 కేజీ లుగా వున్నది. విలువ సుమారుగా కోటి యాభై రెండు లక్షలు వున్న ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. కంటైనర్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులను మరియు ఎస్కార్ట్ వెహికల్ కార్ లో వున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. కంటైనర్ క్రింది భాగంలో అనుమానం రాకుండా ఒక ప్రత్యేకమైన అర తయారు చేసి అందులో ఇట్టి గంజాయిని ప్యాకెట్ల రూపంలో దాచి పెట్టి ఒరిస్సా రాష్ట్రంలో బానందులి గ్రామము నందు సాదు గురుజి, నివాసం చిత్రకొండ, ఒరిస్సా వద్ద కొనుగోలు చేసి సదరు నిషేధిత గంజాయిని లోడ్ చేసుకొని కారులో రాజమండ్రి వరకు తరలించి అక్కడ కంటైనర్ లో ప్రత్యేకమైన సీక్రెట్ ఛాంబర్ అర లో దాచి పెట్టి రాజమండ్రి, అశ్వారావుపేట, సతుపల్లి, వి. యం.బంజర్, విజయవాడ మీదుగా గంజాయి స్మగ్లర్ అయిన చెన్నై కు చెందిన విక్రమ్ వద్దకు కు తరలిస్తున్నట్లు సదరు వ్యక్తులు విచారణలో ఒప్పుకున్నారు. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తుల పై, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన కంటైనర్, కారును మరియు అయిదు మొబైల్ ఫోన్లను మరియు వారి వద్ద వున్న నగదు 4500/- కూడా సీజ్ చేయడం చేశారు. దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ బి. సాయి కిషోర్ రెడ్డి తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి నలుగురు నిందితులు వంతల ఏమలయ్య, తండ్రి: సన్నీ బాబు, వయస్సు :29 సంవత్సరాలు, కులము: కోడు, వృత్తి . కూలి నివాసం: కుడుములు వీడి , కోరుకొండ పోస్ట్, బలపం, చింతపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్పోర్టర్ బి.అర్జున్, తండ్రి బాస్కర్, వయస్సు 25 సంవత్సరాలు, కులం:అధిద్రవిడ, వృత్తి డ్రైవరు, నివాసం : కాయల మేడు, పెరియా ఓబుళాపురం, పోస్ట్, పెరియబులాపురం, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు. (ట్రాన్స్పోర్టర్) షణ్ముగం ఎం. తండ్రి మురుగేశన్, వయస్సు 28 సంవత్సరాలు, కులము: ద్రవిడ, వృత్తి. స్టూడెంట్ నివాసం: కాయలర్మేడు, చిన్న ఓబులాపురం, పేర్లఓబులాపురం, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు ట్రాన్స్పోర్టర్ దేవాకర్, తండ్రి :విరాజ్, వయస్సు: 19 సంవత్సరాలు, కులము: అధిద్రవిడ, వృత్తి: స్టూడెంట్, నివాసం పొందవక్కం, పల్లవడ, తిరువళ్లూర్, తమిళనాడు ట్రాన్స్పోర్టర్, పరారీ లో ఉన్న నిందితులు నలుగురు విక్రమ్ వయస్సు 35 సంవత్సరాలు నివాసం రెడ్ హీల్స్ , చెన్నై, తమిళనాడు, రిసీవర్ సాదు గురుజి, వయస్సు 60 సంవత్సరాలు, నివాసం: చిత్రకొండ , ఒరిస్సా సప్లయర్ జె. సుబ్రమణ్యం, తండ్రి: రఘు రామయ్య , వృత్తి లారీ ఓనర్, నివాసం: కురుమరియమ్మన్, కోలి స్ట్రీట్, ఆట్టంతంగల్ పోన్నేరి, తిరుయాల్లూరు, తమిళనాడు కంటైనర్ వెహికిల్ ఓనర్, వికాశ్ అంకుష్ తంగేడి, తండ్రి అంకుష్ తంగేడి, నివాసం: లోన్వాడి, సిల్లోడ్ తాలూకా, మహారాష్ట్ర (ఏర్టీగా కారు ఓనర్) బుధవారం పట్టుబడిన నలుగురు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట సి.ఐ నాగరాజు, ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు తెలంగాణ ఈగల్ టీమ్ మరియు పోలీస్ సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

**-రంగారెడ్డి జిల్లా వైద్యం,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి**

**రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక ):-**

రంగారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కీలక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వైద్యం,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా నమూనాల సేకరణ కోసం ఏర్పాటుచేసిన రెండు వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాల ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలకు ప్రయోగశాల నమూనాల సేకరణ సులభంగా అందుబాటులోకి రానుంది. అలాగే ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయాల వల్ల రోగులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్ ను ప్రారంభించారు. దీనివల్ల అత్యవసర సేవలు వైద్య పరీక్షలు,చికిత్సలు నిరాటంకంగా కొనసాగుతాయని డాక్టర్ లలిత దేవి తెలిపారు. అదేవిధంగా కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో మానసిక ఆరోగ్య క్లినిక్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ క్లినిక్ ద్వారా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సలహాలు చికిత్సలు అందించడంతో పాటు అవగాహన కలిగించనున్నారు. ఈ జాతీయ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగంగా మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యంగా పరీక్షల భయము, ఓటమిభయము, ఒంటరితనము, సర్దుబాటు సమస్యలు, వ్యసనాలకు బానిస కావడం, జ్ఞాపకశక్తి సమస్యలు మొదలగు వంటి సమస్యల పరిష్కారానికి





టెలి మానసనే కార్యక్రమం ద్వారా వారి సమస్యలకు నివృత్తి చేయనున్నారు.దీనికోసం టోల్ ఫ్రీ నెంబర్ 14416 అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాగిణి డి సి హెచ్ ఎస్,డాక్టర్ రాకేష్,డాక్టర్ అంబికా ప్రోగ్రాం అధికారి,అక్రమ్ సిబ్బంది పాల్గొన్నారు

# కర్ల రాజేష్ మరణానికి కారకులైన పోలీసులను తక్షణమే అరెస్ట్ చేయాలి

**-కేసును పక్కదారి పట్టించాలని చుసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ, కోదాడ డి ఎస్పీ లపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ.**

**చిలుకూరు డిసెంబర్ 24: ( తెలంగాణ పత్రిక )**

మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కోదాడ దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన్ చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐ లతో పాటు పోలీసులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ తో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావ్ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ మాదిగ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ సీఐ లతో పాటు భాగస్వామ్యం అయిన పోలీసులందరి పై ఎస్సి అట్రాసిటి చట్టం,మర్డర్ కేసుల క్రింద తక్షణమే అరెస్ట్ చేయాలని కేసును పక్కదారి పట్టించాలని చుసిన కోదాడ డిఎస్పీ, సూర్యాపేట జిల్లా ఎస్పీ లపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో భాద్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా శిక్షలు పడేదాకా పోరాటం చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రజల్లో ఎండ గడుతాం అని హెచ్చరించారు.ఈ దీక్షల్లో ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్



మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్ మాదిగ, స్థానిక నాయకులు సీనియర్ నాయకులు అమరారాపు శ్రీనివాస్ మాదిగ,సిద్దెల శ్రీనివాస్ మాదిగ,వడ్డేపల్లి వీరబాబు మాదిగ, మహేష్ మాదిగ,కందుకూరు కృష్ణ మూర్తి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

**-అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 24**

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్,




పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**-మొదటిపేజీ తరువాయి:** 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కరాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## అప్పుల బాధతో ఉరివేసుకొని యువకుడి మృతి




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగలగూడెం కు చెందిన ఈరగారి మురళి తండ్రి నరసయ్య వయస్సు 42 సంవత్సరాలు కులం (ఎస్సీ మాల) ఇతనికి భార్య దేవ ఇద్దరు పిల్లలు కొడుకు చరణ్ 18 సంవత్సరాలు బిడ్డ వర్ష 15 సంవత్సరాలు యువకుడు ఉన్నారు ఇంటి మరమ్మత్తుల కొరకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో ఐదు లక్షలు అప్పు తీసుకున్నాడు అది తీర్చలేక కూలి పని దొరకగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ బాధపడుతూ ఉండేవాడు మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు బెడ్ రూమ్ లోకి వెళ్లి పడుకోగా సాయంత్రం 6 గంటలకు వెళ్లి డోర్ తీయడానికి ప్రయత్నించగా లోపలి వైపు గడియ పెట్టుకొని ఉండగా డోర్ గట్టిగా నెట్టగా డోర్ ఓపెన్ అయినదని నా భర్త ఇంటి స్లాబ్ హుక్ కి నైలాన్ తాడు తొ ఉరి పెట్టుకుని చనిపోయి వేలాడు కనిపించాడని నా భర్త ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది చనిపోయాడని భార్య ఈరిగారి దేవా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

## కొండాపూర్ బిసి సర్పంచిని గెలిపించడం అభినందనీయం నీలం మధు



**సంగారెడ్డి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తిరుపూర్ గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్గా సతీష్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు అభినందనలు తెలిపారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు అన్నారు. బుధవారం తెర్పుల్ సర్పంచ్ సతీష్ ను సన్మానించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ వార్డు సభ్యులందరూ పాల్గొన్నారు. అందరిముందు నీలం మధు మాట్లాడుతూ బీసీ నాయకులను ఎన్నుకోవడం అది ఇండిపెండెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలవడం తీర్పుల్ గ్రామంలో ఇలాంటి సంఘ తన జరగడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రతి ఊరు వాడల్లోనూ బీసీ వార్డులే గెలవాలని బీసీ సర్పంచులు ఉండాలని ఆయన తెలియజేశారు. 42 శాతం ఇస్తామని ఇవ్వలేని ప్రభుత్వానికి తగిన గుణపాఠం కావాలని ఆయన హెచ్చరించారు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

**-మొదటిపేజీ తరువాయి:** ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# సంగారెడ్డి మహిళా గొంతు కోసి నిందితుడు అరెస్టు

సంగారెడ్డి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....




సంగారెడ్డి జిల్లా కంది మండలం మామిడిపల్లి శివారులో సుజాత అనే మహిళ గొంతు కోసి చోరీ ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ సత్య గౌడ్ కేసు విచారణలు వివరాలు వెల్లడించారు. మామిడిపల్లి మండలం తాటిపల్లి కి చెందిన జగన్ 37 రాపిడు డ్రైవర్గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి చోరాలకు పాల్పడుతున్నాడని తెలిపారు ఈ క్రమంలోని బంగారం కోసం మహిళపై దాడికి పాల్పడ్డాడని వివరించారు. ఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని డీఎస్పీ సత్తయ్య గౌడ్ తెలిపారు. మరి ఎవరి జోలికి పోకుండా వారికి శిక్ష పడేలా మహిళలకు చోరీలతో పాల్పడుతున్నటువంటి మోసగాళ్లను ఎవరిని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# మహిళలకు భరోసా కల్పించాలి జిల్లా జడ్జి




సంగారెడ్డి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లాలో మహిళలకు పోలీసులు భరోసా కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. సంగారెడ్డిలో మహిళా భరోసా కన్వెన్సీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మహిళలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో మహిళలకు అన్ని విధాల న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలని ఆమె తెలియజేశారు. ఇలాంటి అప్పుడు మొన్న జరిగినటువంటి మామిడిపల్లి విషయంలో కచ్చితంగా దొంగలకు శిక్షపడేలా చూడాలని ఆమె సూచించారు. ప్రజల అవగాహన సదస్సును చేపట్టిన మహిళలు చైతన్యం కావాలని అన్ని శాఖలు సమన్వయతో పని చేస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందని సమావేశంలో ఎస్పీ పరతోష్ పంకాజ్, అదనపు ఎస్పి రఘునందన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

# ఎక్కువ మానేరు నుండి కుడి కాలువకు నీటి విడుదల



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం నుండి కుడికాలువ ద్వారా యాసంగి వరి సాగుకు బుధవారం సుమారు 6వేల ఎకరాల ఆయకట్టు భూములకు ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఇరిగేషన్ అధికారులు సాగునీటిని విడుదల చేశారు. కుడి కాలువ ద్వారా గంభీరావుపేట,ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల్లో దాదాపు 6వేల ఎకరాలకు సాగునీరును అధికారులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, కొత్తపల్లి సర్పంచ్ బుచెల్లి బాలరాజుగౌడ్ కోలామద్ది సర్పంచ్ దిలీప్ కుమార్, లింగన్నపేట సర్పంచ్ పిట్ల ఎల్లయ్య మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్, ఇరిగేషన్ ఈఈ ప్రశాంత్ డిఈ నర్సింగ్, రవికుమార్, ఏఈ లు వంశీ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 31 అర్ధరాత్రి 12 వరకు వైన్ షాపులు

-ఒంటిగంట వరకు బార్లు ఓపెన్

-ప్రభుత్వం జీవో జారీ

హైదరాబాద్, తెలంగాణ పత్రిక బ్యూరో, డిసెంబర్ 24



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది.డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటల వరకు వైన్ షాపులు, జనవరి 1వ తేదీ ఒంటిగంట వరకు బార్లు తెరిచి ఉంచుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.సాధారణంగా అమల్లో ఉన్న సమయ పరిమితులకు మినహాయింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.నూతన సంవత్సర వేడుకల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించారు.అయితే ఈ అనుమతి ఒక్కరోజుకే పరిమితమని స్పష్టం చేసింది. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.తాగి డ్రైవింగ్, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తూ, అన్ని జిల్లాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# అంబరాన్ని అంటిన నవభారత్ 46 వ క్రీడా వార్షిక సంబరం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 24

పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 46వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్. అతిథి గా సిహెచ్ .కాంతారావు పిడి గ్రేడ్ 2నేషనల్ వాలీబాల్ రిఫరీ,పాఠశాల కరెస్పాండెనట టీ . సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ వి కే ప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు నవ భరత్ పాఠశాల విద్యార్థులు ఈ విద్య సంవత్సరం వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభను కనబరిచారు అని అన్నారు.అనంతరం అతిధులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చి ఫాస్ట్ కవాతుని తిలకించి గౌరవ వందనం స్వీకరించారు . ఈ విద్యా సంవత్సరం క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని బండారి నాగ చైతన్య దక్కించు కున్నాడు.అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 17క్రీడా అంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. ఈ







కార్యక్రమంలోప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించినదేశ భక్తి.క్రీడా నృత్యము, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆకృతులు గల పిరమిడ్లు, వ్యాయామం వల్ల శరీరధారుడ్యం పెంపొందించు కోవచ్చునని తెలిపే నృత్యం, ప్రపంచ శాంతిని ప్రబోధించే నృత్యము ప్రదర్శకులనుఆలోచింపచేసాయి.పాఠశాలవ్యాయామ శిక్షకులుఎన్.లక్ష్మివార్షికనివేదికనుసమర్పించారు అనంతరం విజేతలకు ముఖ్య అతిధులు చేతులమీదుగాబహుమతులప్రధానోత్సవంజరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవ భరత్ పాఠశాల లోగో ఐన శ్రధ్వనే లభత్ జ్ఞానం అనేదే అత్యంత స్ఫూర్తి దాయకం అని జ్ఞానం తోనే జీవితం లో రాణించగలం అని, విద్యార్థి దశ లో క్రీడలు శారీరికంగా, మానసికంగా ఆరోగ్యంనీ పెంపొందిస్తాయి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తి ల కన్న ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో గెలిచిన విజేత లకు బహుమతి ప్రదానం జరిగింది. తదనంతరం పాఠశాల జెండాను అవనతం చేసి కార్యక్రమాన్ని ముగించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారిని కరతాళ ధ్వనులతో అతిధులను సాగనంపారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

-రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్షలు

- తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి సత్య నారాయణ డిమాండ్

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంయుక్త కార్యచరణ సమితి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం అధ్యక్షతన నిరాహార దీక్ష కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ ఆఫీస్ ఎదుట బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ జేఏసీ ప్రధాన కార్యదర్శి తులసి సత్యనారాయణ మాట్లాడుతూ 2024 మార్చ్ నుండి దాదాపు 21 మాసంలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమిటే షన్ , గ్రాచూ టీ ప్రభుత్వం నుండి అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావలసిన బకాయిలు అందక తెలంగాణ రాష్ట్రంలో వివిధ





జిల్లాలో దాదాపు 32 మంది ఉద్యోగస్తులు బకాయిలు రాక మానసిక ఆవేదనకు గురై మరణించారని తెలిపారు. ఇట్టి ప్రయోజనాల విషయమే ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన, నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం పై ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఈ రోజు అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేస్తామని, అవసరమైతే హైదరాబాదులో అమర ణ నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావనపల్లి పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగ సుధాకర్, జన పాల వెంకటయ్య కోశాధికారి ధర్మయ్య, సంఘ సభ్యులు ఎస్ఆర్జే వెంకటేశ్వర్లు ప్రభాకర్, సాన రవీందర్, కుబేర స్వామి, రెహమాన్, రిటైడ్ పి జి హెచ్ ఎం తిరుపతి , అమీరుద్దీన్, చొప్పదండి రవీందర్, రాఘవేంద్రరావు, గడీల రమేష్,రిటైర్డ్ సిడిపిఓ ఆనందిని, కే జయశ్రీ పాల్గొన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో వివిధ సంఘాల నాయకులు నెహ్రూ నగర్ పి జి హెచ్ ఎం భాగ్య రేఖ, ఎస్ జి టి సంఘ జిల్లా అధ్యక్షుడు వాసాల హరిప్రసాద్, జిల్లా హెల్త్ గెజిటెడ్ సంఘం అధ్యక్షుడు చేపూరి శ్రీనివాస్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుమాల రామనాథ్, తపస్సు జిల్లా అధ్యక్షుడు జయకృష్ణ, ఎస్సీ ఎస్టీ సంఘమం జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజ్, డిటిఎఫ్ జిల సుధాకర్ రెడ్డ, బి టి ఎఫ్ జిల్లా సంఘ బాధ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంపై నిరసన

-సిరిసిల్ల పట్టణ బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

భగీరథ త్రాగునీటి సరఫరా నిలిచిపోవడానికి నివసిస్తూ సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పట్టణ ప్రజల సమస్యలపై మున్సిపల్ పాలకుల నిర్లక్ష్యాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్లలో మంచినీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందన్నారు. పన్నులు కట్టే ప్రజలకు కనీసం గా తాగునీరు ఇవ్వలేని మునిసిపాలిటీకి పాలన చేసే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రతి వార్డులు పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇది రాజకీయ పోరాటం కాదని ప్రజల జీవన హక్కుల కోసం చేస్తున్న ఉద్యమం అని పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిజెపి నిశ్శబ్దంగా కూర్చోదని పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ధర్నా వద్దకు మున్సిపల్ కమిషనర్ వచ్చి రెండు రోజుల్లో పూర్తిగా సమస్యలు తీర్చుతామని పక్కాగా



ఇచ్చిన హామీతో ధర్నాను విరమింప చేసామని శ్రీకాంత్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రామ్ ప్రసాద్, కొండ నరేష్, మోర శ్రీహరి, పల్లికొండ నర్సయ్య, కాంభోజ శ్రీధర్, అంకారపు రాజు, చొప్పదండి శ్రీనివాస్, మోరా రవి, కోడం రవి, సూరం వినయ్, సిద్ధి దేవరాజు, ఇంజపురి మురళీకృష్ణ, గాలి శ్రీనివాస్, ఊరకొండ రాజు, కొండ ప్రతాప్, రమేష్, సుంకరి బాలకృష్ణ, బండారి వెంకటేశ్వర్లు, జంపరాజు, దేవరాజు, శేఖర్ బాబు, అభిరామారావు, కనుకయ్య, వేముల వైశాలి, కమటం మంజుల, మల్లీశ్వరి, లత, వనిత తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పక్షాన నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం

-27 12.2025 (శనివారం రోజున

-సమయం ఉదయం 10 గంటలకు

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పక్షాన నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం , హాజరుకానున్నారు. కావున రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సోదరులందరూ తప్పనిసరిగా ఈ సన్మాన కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేయడమైనది.

సంగీతం శ్రీనివాస్
జిల్లా అధ్యక్షులు
కాంగ్రెస్ పార్టీ
రాజన్న సిరిసిల్ల జిల్లా



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రామచంద్రాపురం మల్లికార్జున నగర్ కాలనీ లండన్ కిడ్స్ స్కూల్లో
# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం మల్లికార్జున నగర్ కాలనీలోని లండన్ కిడ్స్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణాన్ని రంగురంగుల అలంకరణలు, క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి పాల్గొని మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పిల్లల్లో మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. చిన్నారులు క్రిస్మస్ గీతాలు, నృత్యాలతో అలరించగా, శాంతా క్లాజ్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు రమ్యశ్రీ, అనూష, సాయి శ్రీ గౌరీ, సాయిలక్ష్మి ముఖ్య పాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.



# రైతులకు పంట రుణాలతో పాటు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటుకు

-బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని

-తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ పేర్కొన్నారు.

(తెలంగాణ పత్రిక):

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బ్యాంకర్లతో 2025-26 సెప్టెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ మీటింగ్ (డీసీసీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేటు రంగం బ్యాంకులు సామాజిక భాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఖచ్చితంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా క్రెడిట్ యాక్షన్ పై ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకులు వారీగా, పథకాలు వారీగా మైక్రో లెవల్ లో సమీక్షించటం జరుగుందని, బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ప్రయివేటు సెక్టార్ బ్యాంకులన్నీ ప్రాధాన్యత రంగాలకు రుణాలు అందించాలని, విద్య రుణాలపై చొరవ చూపాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద బ్యాంకులు విరివిగా రుణాలు కల్పించాలని అన్నారు. జిల్లాలో అర్హులైన వారిని పీఎం ఎస్ బివై, పీఎం జేజే బివై పథకాలలో సామాజిక భద్రత బీమా కొరకు నమోదు చేయాలన్నారు. మహిళ సంఘాలు ఆర్థిక పురోగాభిద్ధి సాధించేలా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రభుత్వ



ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అన్నారు. బిబిజినెస్ కరస్పాండెంట్ లు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకొనెలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత క్యాంప్ లు పాఠశాలల్లో నిర్వహించాలని, ప్యాధాన్యత రంగాల్లో అందించే బ్యాంక్ రుణాలను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహకారాలు అందించారో వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (25-26) రూ. 9274 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రూ.7169 కోట్లను రుణాల రూపంలో ఇచ్చారని, 77.30 శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డీఎం హావేలి రాజు వివరించారు. పంట రుణాలకు గాను 1918 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా సెప్టెంబర్ వరకు 990 కోట్ల రూపాయలు అందించారని వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 4622 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ. 2360 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1884 కోట్ల రూపాయలకు గాను రూ. 1073 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 6702 కోట్లకు గాను రూ. 5235 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 702 కోట్లకు గాను రూ. 510 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. విద్య రుణాల క్రింద 220 మంది విద్యార్థులకు 29 కోట్లు మంజూరు, పీఎంఈజిపి పథకం క్రింద 50 యూనిట్లకు గాను 30 యూనిట్లు మంజూరు, ప్రధానమంత్రి ముద్ర లోన్ క్రింద ఈ సంవత్సరం 8505 యూనిట్లకు 134 కోట్లు అందించినట్లు, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ క్రింద 97 వ్యవసాయ పరిశ్రమల కు 148 కోట్లు మంజూరు, నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ క్రింద రూ. 422 కోట్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం రహమాన్, నాబార్డ్ ఏజీఎం రవి ,టిజిబి ఆర్ ఎం చైతన్య, డీఆర్డీఓ రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , ఇండస్ట్రియల్ అధికారి నర్సింహ మూర్తి, పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏనుగుల పద్మావతి

(తెలంగాణ పత్రిక):

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు కాశినాయనకు ఉదయం పూజా కార్యక్రమాలు అభిషేకాలు అనంతరం నూతన వస్త్రాలు పూలమాలతో అలంకరించి ప్రతి బుధవారం పేదల కోసం దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ బుధవారం రోజు దాత కొట్టే వీరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని కొట్టే సుబ్బమ్మ 6,500 అందించి భోజనం ఏర్పాటు చేశారు. పాడుపడిన దేవాలయాలను అభివృద్ధి చేసి దేవాలయాలకు వచ్చే భక్తులకు కాశినాయన నడియాడే సమయంలో భోజనం ఏర్పాటు చేపించేవారని తెలిపారు. దాతలను కాశినాయన ఫోటో పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తుంది. వారిని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏనుగుల పద్మావతి సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు రమణ, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు మాధవి, విశ్రాంత డిప్యూటీ డి ఈ వో కాశీశ్వరావు, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆరే శివ శంకర్ రావు చేతులమీదుగా దాతను ఘనంగా సత్కరించారు ప్రతి బుధవారం



భోజనం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా దాతలు ముందుకు రావాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు కోరారు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం వారు దాత కొట్టే సుబ్బమ్మ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్ వల్లెల గోపాల్ రెడ్డి విశ్రాంత భారతదేశ సైనికుడు లింగారెడ్డి బాలరాజు టీ కొట్టు నారాయణమ్మ చిల్లర దుకాణం లక్ష్మీదేవమ్మ కాశినాయన ప్రియ శిష్యురాలు నరసమ్మ ఓబులమ్మ భోజనం ఆరగించడానికి వచ్చిన కాశీనాయన భక్తులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన సియోన్ ప్రార్థన మందిరం పాస్టర్ కిరణ్

(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రములో అన్ని గ్రామాల్లో క్రిస్టమస్ పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ క్రిస్టమస్ సందర్భంగా ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్టమస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని తేగడ గ్రామంలో గల సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ కిరణ్ కుమార్ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యనారాయణపురం, చర్ల, కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి వర్ధన్, హోమియోపతి వైద్యురాలు పూజ, వైద్య సిబ్బంది, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, కట్టం కన్నారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చడానికి శాశ శక్తు లా ప్రయత్నిస్తా

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి , డిసెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిని నేర రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక నేర నివేదికను ఆయన విడుదల చేశారు. జిల్లాలో గత సంవత్సరంతో పోలిస్తే కొన్ని ఘటనల్లో కేసుల సంఖ్య తగ్గిందని, మరికొన్ని పెరిగాయన్నారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 698 ఆస్తి సంబంధిత నేరాలు జరిగాయని తెలిపారు. ఇందులో 34 హత్యలు, 43 కిడ్నాప్, 67 రేప్ కేసులు, 470 రోడ్డు ప్రమాదం కేసులు ఉన్నాయన్నారు. గతేడాది 37 హత్యలు జరిగితే ఈ సంవత్సరం 34 జరిగాయన్నారు. 2024 లో మొత్తం 720 చోరీలు జరగ్గా ఈ ఏడాది 658 దొంగతనాలు జరిగినట్లు వెల్లడించారు. ఇందులో 47 శాతం కేసుల ఛేదించి 40 శాతం సొత్తు రికవరీ చేశామని తెలిపారు.

## వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రంగి కృష్ణ



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,24 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా జలాల్పూర్ రంగి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం నాడు సాయంత్రం 6 గంటలకు వెల్దుర్తి టిఆర్ఎస్ సర్పంచులు సమావేశమై ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి అధ్యక్షునిగా జలాల్పూర్ సర్పంచ్ రంగి కృష్ణ ఉపాధ్యక్షుడిగా నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి కార్యదర్శిగా రామయ్య పల్లి సర్పంచ్ పావని ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సర్పంచులు పావని ఎద్దులపల్లి చందన చెట్టుపల్లి సర్పంచ్ శేఖర్ ఆరెగూడెం సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి సోమప్ప యశ్వంతరావు పేట సర్పంచ్ మల్లేష్ ఉప్పులింగాపూర్ సర్పంచ్ భూపాల్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఆరెగూడెం శేఖర్ మల్లేష్ గౌడ్ మహేందర్ రెడ్డి శంకర్ జగ్గ అశోక్ సాకారం శ్రీనివాస్ గౌడ్ కమ్మరి శ్రావణ్ పాల్గొన్నారు

## న్యూ ఇయర్ వేడుకల్లో సరదాగా గడపండి

-అతిచేస్తే విశాఖ జైలుకు వెళ్లాల్సిందే: కమిషనర్

(తెలంగాణ పత్రిక):

న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధం అవుతున్నారు.. 2025కి బైబై చెప్పేసి.. 2026కి గ్రాండ్‌గా వెల్‌కం చెప్పేందుకు రెడీ అవుతున్నారు.. అయితే, చట్టపరంగా న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయండి, హద్దు మీరితే విశాఖ సెంట్రల్ జైలే గతి అని మాస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. న్యూ ఇయర్ ముసుగులో మత్తు సరఫరా చేసే ముఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. న్యూ ఇయర్ వేడుకలను నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని.. ఈవెంట్ ఆర్గనైజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.. న్యూ ఇయర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.. పార్టీల్లో మత్తు కలిగించే పదార్థాలు వాడకం నిషేధమని, కొత్త సంవత్సరం ముసుగులో నిబంధనలు అతిక్రమిస్తే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సిందే నన్నారు.. బస్సులు, రైళ్లు తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుండి గంజాయి, డ్రగ్స్ రవాణా, సరఫరాపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. న్యూ ఇయర్ మాటునా ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, సేవించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు..

## పరుగెత్తుతుండగా గుచ్చుకున్న పెన్సిల్

-రక్తస్రావంతో చిన్నారి విద్యార్థి మృతి

(తెలంగాణ పత్రిక):

తను రాసుకునే పెన్సిల్ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో బుధవారం జరిగింది. విహార్ (6) స్థానిక ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం పాఠశాల విరామ సమయంలో మూత్రశాలకు వెళ్లి తిరిగి పరుగెత్తుకుంటూ తరగతి గదికి వస్తుండగా.. అదుపు తప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో చిన్నారి చేతిలో ఉన్న పెన్సిల్ గొంతులో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కూసుమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.